క్లుప్తంగా

మంత్రి తుమ్మలను కలిసిన నాయకులు


మంత్రి తుమ్మలతో నాయకులు

దమ్మపేట: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలంలోని గండుగులపల్లి నివాసంలో పలువురు నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పలు సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. స్పందించిన తుమ్మల త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కక్కిరాల రమేష్, కాసాని నాగప్రసాద్, అన్నవరపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'బెదిరింపులు, దాడులకు భయపడం'


మాట్లాడుతున్న నాయకులు

దుమ్ముగూడెం: రాష్ట్ర ప్రభుత్వం పాలన లోపాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతూ భౌతిక దాడులు చేస్తూ భయపెట్టి, బెదిరించి అణచి వేయడానికి ప్రయత్నిస్తోందని వాటికి కార్యకర్తలు భయపడరని బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో కన్వీనర్లు కణితి రాముడు, జానీపాషాలు విమర్శించారు. ఆదివారం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... కేటీఆర్ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు ఈ ఫార్ములా రేసింగ్ నిర్వహించారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్నికల హామీలను అమలు చేసేదాకా ప్రజల పక్షాన పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లి వెంకట్రావు, కాల్వ పూర్ణయ్య, సరియం సీతారాం, భూక్యా చందు, మడకం రామారావు, కణితి లక్ష్మణ్, దామెర్ల శ్రీనివాసరావు, మడకం భూపతి, జిలకర గంగరాజు, బిలపాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి


మాట్లాడుతున్న నాయకులు

మణుగూరు రూరల్: భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ యూత్ నాయకులు బీఆర్ఎస్ కార్యాలయంలో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, త్వరలోనే కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, ఎస్‌కె జావిద్‌పాషా, ఉప్పుతల రామారావు, బర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను మరవొద్దు..


అశ్వారావుపేటరూరల్: ముగ్గులు వేస్తున్న మహిళలు


ములకలపల్లిలో..


బూర్గంపాడు: ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం

- సంక్రాంతి సందర్భంగా ముగ్గులు, క్రికెట్ పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

అశ్వారావుపేటరూరల్: సంస్కృతీ సాంప్రదాయాలకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఏంతైనా ఉందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీలను నిర్వహించడంతో నేటి తరానికి తెలుగు సంస్కృతిపై అవగాహన ఏర్పడుతందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్‌బాబు, జూపల్లి ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ, రామస్వామి, శ్రీను, సంఘం బాధ్యులు కురిశెట్టి నాగబాబు, చిక్కం గోపి, అప్పారావు, కట్టా సుబ్బారావు, లక్కినేని నరేంద్ర పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలోని భక్త అభయాంజనేయస్వామి ఆలయంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర అర్చక పురోహితులు ఓరుగటి సురేశ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గంగాధర సీత, మండల అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ రాజు, కీసరి వీరభద్రం, ఆలయకమిటీ చైర్మన్ శనగపాటి రవి, హనుమాన్ చాలీసా కమిటీ సభ్యులు పుల్లూరి జయశ్రీ, గొడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

బూర్గంపాడు: తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం, ఐద్వా ఆధ్వర్యంలో సారపాకలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ మాట్లాడగా బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్‌కే.అబీదా,పాపినేని సరోజిని, లీలావతి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం: ఎమ్మెల్యే పాయం


బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపాడు: ఆరోగ్యకర సమాజం కోసం క్రీడలు ప్రతీ ఒక్కరి దినచర్యలో భాగం కావాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ..17 ఏళ్ల క్రితం రోడ్డుప్రమాదంలో మృతిచెందిన క్రికెటర్ యూసుఫ్ జ్ఞాపకార్థం అతని మిత్రబృందం ప్రతీ ఏటా సంక్రాంతికి అంతర్‌జిల్లాల స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించటం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ నాయకులు, టోర్నమెంట్ నిర్వాహక ప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీఎల్ టోర్నీ ప్రారంభం

గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. స్నేహపూర్వక వాతావరణంలో టోర్నీని నిర్వహించుకోవాలని, అందుకు క్రీడాకారులు అందరు పరస్పరంగా సహకరించుకోవాలని సూచించారు.

క్రీడలతో స్నేహభావం: ఎమ్మెల్యే జారె


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) : క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందించడంతోపాటు దేశ దారుఢ్యాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని బుచ్చన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. నాయకులు పర్సా వెంకట్, దుబ్బాకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి, నరేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్రాంతి కప్ విజేత అనిల్ ఎలెవన్


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

దుమ్ముగూడెం: మండలంలోని ములకపాడు వైద్యశాల అవరణలోని క్రీడామైదానంలో గత రెండు వారాలుగా నిర్వహిస్తున్న సంక్రాతి కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భద్రాచలంకు చెందిన అనిల్ ఎలెవన్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి కైవసం చేసుకుంది. అదేవిధంగా కొత్తూరు జట్టు ద్వితీయ, లక్ష్మీనగరం టీం తృతీయ, భద్రాచలంకు చెందిన చిన్ని లెవన్ నాలుగవ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నాయి. విజేతలకు బొల్లి పృథ్వీ బ్రదర్స్, యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. పృథ్వీ, యలమంచి వంశీ, తెల్లం హరికృష్ణ, కామేష్, శ్రీను, రఘు, గోసుల వెంకటేశ్వరావు, కార్తీక్, కల్లూరి సుమన్ పాల్గొన్నారు.

సంక్రాంతి సందడి షురూ..

- గ్రామాల్లో గంగిరెద్దుల విన్యాసాలు


బూర్గంపాడులో గంగిరెద్దుతో నిర్వాహకుడు

బూర్గంపాడు: గ్రామాలలో సంక్రాంతి సందడి మొదలైంది. గ్రామ వీధుల్లో గంగిరెద్దుల వారు వీధివీధి తిరుగుతు ఎద్దులతో విన్యాసాలు చేయిస్తున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు పిల్లలు, పెద్దలను ఆకట్టుకుంటున్నాయి. సంక్రాంతికి తమ భజనలతో సందడి చేసే హరిదాసులు మండలంలో కనిపించటం లేదు. గంగిరెద్దుల వారైనా గ్రామాల్లో తిరుగుతు సంక్రాంతి శోభ తీసుకొస్తున్నారు.

తక్షణమే రుణమాఫీ చేయాలి


మాట్లాడుతున్న సత్యనారాయణ

ములకలపల్లి: అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్సా శ్రీరాములు అధ్యక్షతన ములకలపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సంఘం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట రుణాల పేరిట రైతులకు బ్యాంకర్ల ఒత్తిడిని వెంటనే నిలిపి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, గొగ్గెల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీనర్సయ్య, సోయం కృష్ణ, వెంకటేశ్వర్లు, పెంకె భద్రం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే ఆదినారాయణ


పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరతరగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం డ్రెయినేజీ, రహదారి విస్తరణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం మండలంలోని వినాయకపురం గ్రామంలోని శ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఇటీవలె జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కోదండ వెంకటరామారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.నాగకిషోర్ తోపాటు టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన పల్లెల రామలక్ష్మయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్‌బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, ప్రమోద్, ఆకుల శ్రీను, చందా సతీష్, జుజ్జురపు దుర్గారావు పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండలకేంద్రం చంద్రుగొండలో నిర్మాణ దశలో ఉన్న డ్రెయినేజీ పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాయకులు భోజ్యానాయక్, దారం గోవింద రెడ్డి, ఇమ్రాన్, కడియాల పుల్లయ్య, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలచెరువులో పర్యాటకుల సందడి


పర్యాటకులతో సీఐ అశోక్‌రెడ్డి

అశ్వాపురం: మండల పరిధిలోని కాకతీయులకాలం నాటి తుమ్మలచెరువులో రెండు రోజులుగా పర్యాటకులు సందడి చేస్తున్నారు. సంక్రాంతి సెలవులు కావడంతో చెరువు వద్ద పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. ఆదివారం సీఐ అశోక్‌రెడ్డి చెరువును సందర్శించి బోటు షికారు చేసి నిర్వాహకులతో మాట్లాడి పలు జాగ్రత్తలు సూచించారు. ఇటీవల కలెక్టర్ చొరవతో చెరువులో బోటింగ్‌ను ప్రారంభించారు. మూడు బోట్లు ఏర్పాటు చేశారు.

ఆదరణకు నోచుకోని ప్రకృతివనాలు

- వనంలో ఎండుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు


నిరుపయోగంగా ఉన్న పల్లె ప్రకృతివనం


ఎండిపోయిన మొక్కలు

మణుగూరు రూరల్: ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పల్లె ప్రకృతివనాలు ఆదరణకు నోచుకోవడం లేదు. దీంతో వనాలు నిరుపయోగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ హయంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతీ పంచాయతీకో ప్రకృతివనాన్ని నిర్మించారు. మండలంలో 14 పంచాయతీలకు పల్లె ప్రకృతి వనం నిర్మించేందుకు ప్రభుత్వమే భూసేకరణ చేపట్టి లక్షలాది నిధులను వెచ్చించి వనాలను ఏర్పాటు చేసింది. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో వనాల్లో సస్యరక్షణ పనులు చేస్తూ మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టారు. ఒక్కో వనం నిర్మాణానికి రూ.2 లక్షల నుండి రూ.5 లక్షల వరకు ఖర్చు చేయగా ఆహ్లాదం కోసం కావాల్సిన మొక్కలను కొనుగోలుకు పంచాయతీల నిధులతో పాటు ఉపాధి హామీ పథకాన్ని కూడా వినియోగించుకున్నారు. కానీ ప్రస్తుతం ప్రకృతివనాలకు వెళ్తే ఆహ్లాదం మాట పక్కన పెడితే ఆయాసం వచ్చే అవకాశం వస్తుందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వనాలపై దృష్టి పెట్టకపోవడంతో ఆదరణ కరువై నాటిన పండ్లు, పూల మొక్కలన్నీ ఎండుముఖం పట్టాయి. పెద్దల కోసం వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఏర్పాటు చేసిన వస్తువులు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. వనాలు అధికారుల పర్యవేక్షణా లోపంతో నిర్వీర్యం అవుతున్నాయి. ఇదిలా ఉంటే పలువురు పాలకుల ముందుచూపు లేమి వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అయిందని ప్రజలు వాపోతున్నారు.

భారంగా నిర్వహణ..

పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రకృతివనాల నిర్వహణ భారంగా మారింది. వనాల నిర్మాణ సమయంలో పంచాయతీ సిబ్బందితో పాటు ఉపాధిహామీ కూలీలతో నిర్వహణ పనులు చేపట్టారు. వనంలో కలుపు తీయడానికి, మొక్కల సంరక్షణకు, నీటి నిర్వహణ తదితర పనుల కోసం ప్రతీ నెల రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ఖర్చవుతున్నట్టు తెలిసింది. దీంతో ప్రస్తుతం ఉపాధి హామీ నుంచి నిధులేమి కేటాయించకపోకపోడంతో పల్లె ప్రకృతి వనాల నిర్వహణ పంచాయతీలకు పెను భారమైంది.

వెలవెలబోతున్న వనాలు..

ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాలు వెలవెలబోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, నిధుల లేమితో పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలు ఎండుముఖం పట్టగా కొనోకార్పస్ వంటి ప్రజలకు హాని కలిగించే మొక్కలను కొత్తగా అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వ ఆదేశాలతో తొలగించారు. దీంతో పల్లె ప్రకృతి వనాలు మొక్కలు లేక ఖాళీ స్థలాలుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పల్లె ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకొచ్చి ఆహ్లాదాన్ని పంచాలని ప్రజలు కోరుతున్నారు.

వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం


భద్రాచలంటౌన్: వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్ తదితరులు


బూర్గంపాడు: క్విజ్ పోటీల్లో విజేతకు బహుమతి అందజేత


అశ్వారావుపేటరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


మణుగూరు రూరల్ : బీజేపీ ఆధ్వర్యంలో..

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ యువజన దినోత్సవాన్ని రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు, స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ పాల్గొని స్వామి వివేకనంద విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

బూర్గంపాడు: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో మోరంపల్లిబంజరలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. రిటైర్డ్ హెచ్ఎం కొండ్రు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు బానోత్ వెంకటేశ్వర్లు, బీజేపీ మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీనివాస్, వెంకట్, సింగం శరభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ మేనేజర్ వేలూరి సుబ్రహ్మణ్యం అన్నారు. అశ్వారావుపేట రింగ్‌రోడ్ సెంటర్లో కెమిలాయిడ్స్, వికాస తరంగణి సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్‌బాబు, జూపల్లి ప్రమోద్, నిర్మల పుల్లారావు, జ్యేష్ఠ సత్యనారాయణ, వీహెచ్‌పీ కార్యదర్శి తనికెళ్ల రవికుమార్, వీకేడీవీ కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, కొఠారు చలపతిరావు, ఎస్సై టీ యయాతి రాజు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్ : బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆధ్యాత్మిక మార్గాన్ని ప్రపంచానికి చవిచూపించిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా రఘుపతిరావు



చంద్రుగొండ : బీజేపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని మద్దుకూరు గ్రామానికి చెందిన నల్లమోతు రఘుపతిరావును పార్టీ జిల్లా కమిటీ నియమించి ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పోకలగూడెం గ్రామానికి చెందిన గుగులోతు రాజేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా రఘుపతిరావు మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు.

గ్లో సైన్ బోర్డు ఏర్పాటు

దుమ్ముగూడెం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల ఆలయం చేరుకునే ప్రధాన రహదారి వద్ద దేవస్థానం ఆర్చి గేటుకు దేవస్థానం పేరుతో గ్లో సైన్ బోర్డు అంబికా దర్బార్ బత్తి సంస్థ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. గతంలో ఇక్కడ ఇలాంటి సూచిక బోర్డు లేనందున భక్తులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆర్చి దగ్గర బోర్డు ఏర్పాటు చేయించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


దుమ్ముగూడెం: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


అశ్వాపురంలో..

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999–2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ప్రస్తుత జీవిత విశేషాలను ఒకరికొకరు పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగపతి, రామారావు, రాంబాబు, బద్రీనాథ్, రాజేంద్రప్రసాద్, రాజ్యలక్ష్మి, పద్మ, గడ్డం ఆదాము, ప్రవీణ్, పత్తి అశోక్, శివ, కరుణాకర్, బాలకృష్ణ, కామేష్, నీలిమ, యశోద, శాంతిప్రియ భానుప్రియ, బేబీ, రమాదేవి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008–09 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 16 ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట చేరి తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.